# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## సెంట్రల్ మిలటరీ కమీషన్

**పత్రికా ప్రకటన** తేది : 20-11-2011

## ప్రజలపై యుద్ధం "ఆపరేషన్ గ్రీన్ హంట్"ను ఓడించే లక్ష్యంతో ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేద్దాం!

### పి.ఎల్.జి.ఏ. 11వ వార్షికోత్సవం సందర్భంగా సి.పి.ఐ. (మావోయిస్టు) సెంట్రల్ మిలటరీ కమీషన్ (సి.ఎం.సి.) పిలుపు!

**ప్రియమైన ప్రజలారా!**

డిసెంబర్ 2 నాటికి ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి.ఎల్.జి.ఏ.) 11 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతోంది. ఈ సందర్భంగా ప్రజలపై దోపిడి పాలకవర్గాల యుద్ధం 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ఓడించే దృఢసంకల్పంతో 11వ వార్షిక వారోత్సవాలను జరపాల్సిందిగా సిపిఐ (మావోయిస్టు) నేతృత్వంలోని సెంట్రల్ మిలటరీ కమీషన్ (సిఎంసి) ప్రజలకు పిలుపునిస్తోంది. గత సంవత్సర కాలంలో భారతదేశంలో పీడిత ప్రజల విముక్తికై సాగుతున్న ప్రజాయుద్ధంలో దాదాపు 150 మంది నేలతల్లి ఉత్తమ పుత్రికలు, పుత్రులు, సాధారణ ప్రజలు తమ నులివెచ్చని నెత్తురు ధారబోశారు. ఈ యోధులందరికీ జోహార్లరిస్తూ వారి ఆశయ సాధనకై ప్రతినబూనుదాం.

దోపిడి పాలకవర్గాలు ఈ సంవత్సర కాలంలో వందలాది మంది స్థానిక ప్రజాసంఘాల, విప్లవ ప్రజా ప్రభుత్వాల కార్యకర్తలను, ప్రజలను పోలీసులు అరెస్టు చేసి నల్లచట్టాలు మోపి జైలుపాలు చేశారు. విప్లవ సాంస్కృతికోద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయడం కోసం ఝార్ఖండ్ అభేన్ కళాకారుడు కామ్రేడ్ జీతన్ మరాండీ సహా నలుగురికి ఉరిశిక్ష విధించారు. దీనిని వ్యతిరేకిస్తూ, ఉరిశిక్ష రద్దుకై బలమైన ప్రజా ఆందోళనను నిర్మించాల్సిన అవసరం ఉంది. సిపిఐ (మావోయిస్టు) నాయకత్వాన్ని దెబ్బతీయడంలో భాగంగా సాగుతున్న శత్రు ఇంటెలిజెన్స్ కుక్కల వేటలో 2011 ఏప్రిల్ 29న ముగ్గురు కేంద్రకమిటీ సభ్యులు, జూన్ నెలలో పీబీఎం కామ్రేడ్ భూపేష్ దా, అనేక మంది ఇతర నాయకత్వ కామ్రేడ్స్, కార్యకర్తలు శత్రు చేత జిక్కారు. వీరిని జీవితాంతం జైలులో బంధించేందుకు శత్రువు కుట్రలు పన్నుతున్నారు. ఈ రాజకీయ ఖైదీల విడుదలకై ప్రజలు ఎక్కడికక్కడి పోరాటాలు చేపట్టాలని సిఎంసి పిలుపు నిస్తోంది.

ఫాసిస్టు ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా మన పిఎల్‌జిఏ బలగాలు దేశవ్యాప్తంగా గత 2010 డిసెంబర్ నుంచి 2011 అక్టోబర్ వరకు నిర్వహించిన దాడులలో సుమారు 150 మంది కిరాయి పోలీసు మూకలను నిర్మూలించి, 180 మందిని గాయపర్చి, 60 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో విజయవంతమయ్యాయి. ఇంతేకాక పిఎల్‌జిఏ బలగాలు నిరంతరాయంగా సాగించిన సింగిల్ యాక్షన్లలో సుమారు 170 మంది ప్రజావ్యతిరేకులను నిర్మూలించాయి. ఇందులో ప్రత్యేకించి ప్రజా మిలీషియా బలగాల పాత్ర చెప్పుకోదగ్గది.

ప్రస్తుతం ఆపరేషన్ గ్రీన్‌హంట్ ఫాసిస్టు దాడి రెండవ ఫేజ్ కొనసాగుతున్నదని దోపిడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. 2009 మధ్య నుండి సోనియా–మన్మోహన్‌సింగ్–చిదంబరం ముఠా దేశ ప్రజలకు వ్యతిరేకంగా ప్రారంభించిన ఈ అన్యాయమైన యుద్ధం (గ్రీన్ హంట్ సైనిక దాడి), ఆదివాసీ ప్రాంతాల్లో నిక్షిప్తమై వున్న ఖనిజ సంపదను దళారీ పెట్టుబడిదారీ కంపెనీలకు, బహుళజాతి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకేననేది నేడు అందరికీ తెలిసినదే. ఈ 'ప్రజలపై యుద్ధాన్ని' మరింత పాశవికంగా కొనసాగించడం కోసం దండకారణ్యంలో ఈ సంవత్సరం మే చివర్లో ప్రభుత్వం శిక్షణ పేరిట బ్రిగేడ్ స్థాయిలో సైన్యాన్ని దింపింది. వాస్తవానికి కార్పొరేట్ దోపిడికి అడ్డంగా నిలిచిన విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో పోలీసు–పారా మిలిటరీ బలగాలు నిర్వహిస్తున్న కౌంటర్–ఇన్‌సర్జన్సీ ఆపరేషన్స్‌కు దాదాపు గత ఆరేళ్లుగా సైన్యాధికారులు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్‌లతో సహ వివిధ రాష్ట్రాల్లో సైన్యమే స్వయంగా కౌంటర్–టెర్రరిజం జంగిల్ వార్‌పేర్ స్కూళ్లను ఏర్పాటు చేసి పోలీసు–పారామిలిటరీ బలగాలకు ప్రత్యేక శిక్షణనిస్తున్నది. ఎన్నో సార్లు సైనిక ఉన్నతాధికార్లు బస్తర్ పర్యటనలు చేశారు. సల్వాజుడుం అత్యంత క్రూరంగా నడుస్తున్న రోజుల్లోనే అమెరికన్ కాన్సులేట్ అధికారులు పలు మార్లు కాంకేర్‌లోని జంగిల్ వార్‌ఫేర్ స్కూలును పర్యటించి వెళ్లడం, రాయ్‌పూర్‌లో రమణ్‌సింగ్‌తో, పోలీసు వున్నతాధికార్లతో మంతనాలు జరపడం ఇది అమెరికా సామ్రాజ్యవాదుల మార్గదర్శకత్వంలోనే జరుగుతున్నదన్న దానికి తిరుగులేని వుదాహరణలు.

ఫాసిస్టు ఆపరేషన్ గ్రీన్ హంట్ సైనిక దాడిలో ప్రజలపై దాడులు, హత్యలు–మహిళలపై లైంగిక అత్యాచారాలు, గృహ దహనాలు–లూటీలు, పంటల విధ్వంసం, కోళ్లు పందులు మేకల అపహరణ సాధారణ విషయమైంది. దండకారణ్యంలో చింతల్‌నార్ హత్యలు–అత్యాచారాలు, గృహదహనాలు–లూటీలు, పశ్చిమబెంగాల్‌లోని లాల్‌గఢ్ ప్రాంతం నేతాయి గ్రామంలో సిపిఎం గూండాలు, కేంద్ర–రాష్ట్ర సంయుక్త బలగాల అండతో సాగించిన నరసంహారం, ఝార్ఖండ్‌లోని గుమ్లా జల్లా జామ్‌గాయి గ్రామంలో పిఎల్‌ఎఫ్ఐ గూండాల హత్యాకాండ ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. విప్లవ ప్రతిఘాతుక సల్వాజుడుం, సేంద్ర, నాగరిక్ సురక్షా సమితి, శాంతి సంఘాలు, బీహార్, ఝార్ఖండ్‌లోని పలు రకాల హంతక దళాలు సహా ప్రభుత్వ సాయుధ బలగాలు హతమారుస్తున్న వాళ్లలో నూటికి 99 మంది నిరాయుధ ప్రజలే. ఇది ప్రజలపై యుద్ధం అనడానికి ఇదో పెద్ద నిదర్శనం.

దండకారణ్యాన్ని మావోయిస్టు గెరిల్లాల స్థావరం అని చిత్రిస్తూ, ఆదివాసీ ప్రాంతాల్లో భూమి బదలాయింపును నిషేధించే చట్టాలు, పెసా చట్టం మొదలైన వాటన్నింటినీ ఉల్లంఘిస్తూ భారత సైన్యం 'శిక్షణ' పేరుతో అక్కడ కాలుమోపింది. కాని, నిజానికి భారత సైన్య లక్ష్యం. వాళ్ల ఆదిమ సంస్కృతిని, అతి ప్రాచీనమైన మానవ సముదాయాన్ని తుడిచిపెట్టడం కోసమూ, మావోయిస్టుల నాయకత్వంలో వాళ్లు నెలకొల్పుకుంటున్న జనతన సర్కార్లను మొగ్గలోనే తుంచి వేయడం కోసమూ అక్కడి నుంచి వాళ్లను తరిమివేయడమే. ఇందుకోసం 'సైనిక బలగాల ప్రత్యేక అధికారాల చట్టం'లోని మెజారిటీ అంశాల్ని, ఆత్మరక్షణ పేరుతో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని అధికారాల్ని ఇచ్చింది. దీంతో దేశ సరిహద్దుల్ని కాపాడాల్సిన సైన్యం భారతదేశం నడిబొడ్డున తన స్వంత ప్రజలపై యుద్ధానికి

సిద్ధమైంది. కాశ్మీరు, ఈశాన్య జాతుల పోరాటాలపై భారత సైన్యం, పారామిలటరీ బలగాలు సాగించిన హత్యాకాండలను, అత్యాచారాలను నేడు మధ్యభారతానికి విస్తరించాలనే సామ్రాజ్యవాదుల, బహుళ జాతి కంపెనీల ప్రయోజనాలని కాపాడాలనే భారత పాలకవర్గాల కుట్రలకు వ్యతిరేకంగా భారతదేశవ్యాప్తంగా అన్ని ఆదివాసీ ప్రజా సముదాయాలు ఉద్యమించాలి. అన్ని వర్గాల, సెక్షన్ల ప్రజలు, ప్రజాస్వామికవాదులు, దేశభక్త శక్తులు, ప్రజా సంఘాలు వీరికి అండగా నిలవాలి.

**ప్రియమైన ప్రజలారా!**

సామ్రాజ్యవాద ఎల్‌పిజి విధానాల వికృతమైన అభివృద్ధి పర్యవసానంగా అంతర్జాతీయంగా సుడులు తిరుగుతున్న ఆర్థిక మాంద్యం ప్రభావం మన దేశంపైన కూడా తీవ్రంగానే పడింది. అవినీతి పెరిగిపోవడం, నిరుద్యోగం, అధిక ధరలు, దారిద్ర్యం, విస్థాపిత సమస్య వల్ల, భూములు, అడవులు, నీరు కోల్పోవడం వల్ల కార్మిక, కర్షక, మధ్యతరగతి పీడిత ప్రజానీకానికి పరిస్థితులు దుర్భరంగా మారడంతో వారికి విప్లవం తప్ప మరో మార్గం ఏదీ లేకుండా పోయింది. విప్లవానికి భౌతిక పరిస్థితులు పరిపక్వమవుతున్నాయి. అన్ని సెక్షన్ల ప్రజల సమ్మెలు, ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆర్థిక పోరాటాలు రాజకీయ పోరాటాలుగా మారుతున్నాయి. వెనుకబడిన ఆదివాసీ రైతాంగ ప్రజల రాజకీయ ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. లాల్‌గఢ్, కళింగనగర్, నారాయణపట్నా, యాంటీ–పోస్కో, నియమగిరి, మాలీ, దేవమాలీ, సింగరేణి, ఓపెన్ కాస్టులు, పోలవరం, సోంపేట, కాకరాపల్లి, జైతాపూర్, గ్రేటర్ నోయిడా వంటి పోరాటాలు, ఝార్ఖండ్‌లో పట్టణాభివృద్ధి పేరుతో నిర్వాసితులైన ప్రజల పోరాటం, దేశవ్యాప్తంగా ఎస్‌ఈజడ్‌లకు వ్యతిరేకంగా పోరాటాలు, అధిక ధరలు, అవినీతి వ్యతిరేక పోరాటాలు, రైతాంగ సమస్యలపై పోరాటాలు, దళిత, మహిళా సెక్షన్ల పోరాటాలు, పెంపొందుతున్న ప్రజల రాజకీయ చైతన్యానికి అద్దం పడుతున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు మిలిటెంట్‌గా ప్రజలు కదులుతున్నారు. కాశ్మీరు జాతి విముక్తి పోరాటం ఆరని మంటలా కొనసాగుతూనే ఉంది. ప్రజల మిలిటెంట్ పోరాటాలను పక్కదారి పట్టించేందుకు, సామ్రాజ్యవాదుల కనుసన్నలలో, చెప్పుచేతల్లో ఉండే ఎన్‌జిఓలు, అన్నాహజారే వంటి వారి నేతృత్వంలో అహింస పేరుతో నిరాహారదీక్షల పోరాట రూపం ముందుకు తెస్తున్నారు. పీడిత ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచిన మన మావోయిస్టు పార్టీపైన, ఆందోళనలలో కదులుతున్న కార్మిక, కర్షక, మధ్యతరగతి, పీడిత ప్రజానీకంపైన దోపిడి పాలకుల ఫాసిస్టు దమనకాండ పెరుగుతోంది. ఆర్థిక, రాజకీయ సంక్షోభం అంతటా మరింత తీవ్రతరమవుతన్న పరిస్థితుల్లో విశాల ప్రజానీకం విప్లవ తత్వాన్ని ప్రదర్శిస్తూ, చివరి ఊపిరి వరకూ పోరాటం అనే నినాదంతో ప్రజా ఆందోళలను చేయాలి. దైనందిన సమస్యల నుంచి రాజకీయ సమస్యల వరకూ అన్నింటిలోనూ పెద్దయెత్తున కదలాలి. నిశ్చయాత్మకమైన రాజకీయ పోరాటాలు సాగించకుండా పీడిత ప్రజలు ఆర్థిక ప్రయోజనాలు పొందడం సాధ్యం కావని గుర్తించి, ఈ ఆందోళనలను "ప్రజాయుద్ధం ద్వారా రాజకీయ అధికారం స్వాధీనం చేసుకోవాలి" అనే నినాదంతో జత చేసి ఉన్నతస్థాయికి అభివృద్ధి చేయాలి.

**కేంద్ర మిలటరీ కమీషన్ పిలుపు :**

కార్మిక–కర్షకులారా, ఆదివాసీ ప్రజలారా, శ్రమజీవులారా, మహిళలారా, విద్యార్థి–యువజనులారా, మేధావులారా! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'ప్రజలపై యుద్ధం' గ్రీన్‌హంట్ ఆపరేషన్‌ను ఓడించడానికై అనేక ఉద్యమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఇందులో వేలాదిగా ప్రజలు, ప్రత్యేకించి ఆదివాసీ రైతాంగం కదులుతున్నారు. ఈ ఉద్యమాలతో సకల వర్గాల, సెక్షన్ల ప్రజలూ మమేకం కండి! ఆదివాసీలంతా టెర్రరిస్టులనే ముద్ర వేసి లేగదూడలపై ఎగబడ్డ తోడేళ్ల గుంపులాగా, ఆదివాసీలను వందలాదిగా ఊచకోత కోయడాన్ని, వారి మాన, ప్రాణాలనూ, సర్వాన్నీ హరించివేస్తున్న కిరాయి పోలీసుల పాశవిక దాడుల్ని అడ్డుకునేందుకు క్రియాశీలంగా కదలండి! మావోయిస్టులు హింసావాదులు కారు. నిజం చెప్పాలంటే శాంతికాముకుల్లో వారు అగ్రశ్రేణిలో నిలుస్తారు. వారిపై విషం కక్కుతున్న బూర్జువా ప్రచార సాధనాల దుష్ప్రచారాన్ని నమ్మకండి! మీరు విప్లవోద్యమ పక్షం వహించండి! ఈ శత్రుదాడిని ఓడించకపోతే, విప్లవోద్యమాన్ని, మావోయిస్టు పార్టీని, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని, ప్రత్యామ్నాయ ప్రజా రాజ్యాధికార నిర్మాణాలను, ప్రజా సంఘాలను తుడిచిపెట్టే శత్రు కుట్రలను ఓడించకపోతే విప్లవోద్యమం సాధించిన విలువైన ఫలాలన్నీ నాశనమైతాయి. కాబట్టి శత్రువును ఒంటరిచేసి దెబ్బతీయటంలో మీ వంతు పాత్రను నెరవేర్చండి! పెద్దయెత్తున పిఎల్‌జిఏలో చేరి ప్రజాసైన్యపు బలగాన్ని అనేక రెట్లు పెంచి దాన్ని బలోపేతం చేయండి! భూమి–అధికారం–ప్రజాస్వామ్యం–ప్రజాసైన్యనిర్మాణం–స్వావలంబన నినాదాలతో నేడు దేశంలో అనేక ప్రాంతాలలో ఉవ్వెత్తున సాగుతున్న ప్రజా ఉద్యమాలతో మమేకం కండి! వారితో చేతులు కలపండి! పిఎల్‌జిఏ చేపట్టే సాయుధ ప్రతిఘటనా పోరాటాలలో భుజం–భుజం కలపండి! దోపిడివర్గాలను సమూలంగా నాశనం చేయకుండా మౌలికమార్పు ఏదీ రాదు. వారు విదిలించే ఎంగిలిమెతుకుల్లాంటి సంస్కరణల వల్ల ప్రజల జీవితాలు మరింతగా నాశనమైపోతాయే తప్ప అవి ప్రజలకు ఒరగబెట్టేదేమీ లేదు. ప్రజా ఐక్యతను దెబ్బతీసే కుట్రలో భాగమే సంస్కరణలని చాటిచెబుతూ, వాటిని తిప్పికొట్టి, ప్రత్యామ్నాయ నూతన ప్రజాస్వామిక వ్యవస్థ కోసం ముందడుగేద్దాం! రండి! పోరాడ సాహసిస్తే అంతిమ విజయం ప్రజలదే!

- ☆ దండకారణ్యం, బీహార్–ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా చేసే లక్ష్యంతో పిఎల్‌జిఏను పిఎల్ఏగా, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేద్దాం!
- ☆ మావోయిస్టు విప్లవోద్యమ నిర్మూలనకు భారత దోపిడివర్గాలు శిక్షణ పేరుతో సైన్యాన్ని మోహరించడాన్ని వ్యతిరేకిద్దాం!
- ☆ భారత పీడిత ప్రజలపై దోపిడీ, పీడన, అణచివేత సాగిస్తున్న భారత కిరాయి సైన్యానికి మహత్తర ప్రజాయుద్ధం ద్వారా బుద్ధిచెబుదాం!
- ☆ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

విప్లవాభినందనలతో,

(signature)

**(దేవ్‌జీ)**

సెంట్రల్ మిలటరీ కమీషన్ (సిఎంసి) సభ్యుడు,

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**